# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 25 నవంబరు 2024





# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



● డోర్ లాక్, వలస వెళ్లిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి



మిగతా 8లో

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్



పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి

● జిల్లాలో చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎంకి వివరించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

● డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి ● సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

మిగతా 4లో

## పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలి

● జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి : ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి





మిగతా 5లో

## భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి


:రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



మిగతా 8లో

## చివరి దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు

: కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 5లో


సూర్య

www.suryaa.com

విలేకరులు కావలెను

ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

కావలసిన సెంటర్లు

గుమ్మడిదల, అమీన్‌పూర్, కంది, సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, నారాయణఖేడ్, సిర్గాపూర్, మానూర్, నాగలిగిద్ద, కంగ్టి, నిజాంపేట్, హత్నూర్, చౌటుకూరు, వట్‌పల్లి, ఝరాసంగం.

ఆసక్తి గల అభ్యర్థులు

సంప్రదించవలసిన ఫోన్ నెం. 9949922815

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి: సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**- ముగిసిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన.**

**-ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 ముగింపు ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, విశిష్ట అతిథి గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులు అద్భుతమైన మేధస్సుతో నూతన ఆవిష్కరణలు చేస్తున్నటువంటి బావి శాస్త్రవేత్తలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. విద్యార్థులు ఉన్నతమైన కలలు కనాలని వాటిని నెరవేర్చుకునేందుకు నిరంతరం శ్రమించాలి అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మొత్తం 801 ప్రదర్శనలు ప్రదర్శించాలని 3998 మంది విద్యార్థులు, 460 మంది ఉపాధ్యాయులు వచ్చారని జిల్లా విద్యాధికారి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన




విద్యార్థులకు ఏడు అంశాలలో ప్రథమ బహుమతి ఏడో అంశాలలో ద్వితీయ బహుమతులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. ఉపాధ్యాయ విభగంలో ఇద్దరు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. మూడు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతానికి 11 కమిటీలలో పనిచేసిన కన్వీనర్లు కూకన్వీనర్లకు మరియు కమిటీ సభ్యులకు ఎన్సిసి విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.

# బిజేపి మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించండి

**- మతోన్మాద, విద్వేష శక్తుల నుండి తెలంగాణను రక్షించుకుందాం - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు - మతోన్మాదా అంశంపై సిపిఐ - సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు మతోన్మాదం అంతం కోసం బిజెపిని తరిమికొడదాం: ఎండి యూసుఫ్ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు**

సంగారెడ్డి మేజర్ న్యూస్...బిజేపి మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించాలని, బీజేపీ నియంతృత్వ పాలనపై పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. మతోన్మాద అంశం పై జిల్లా సదస్సు సంగారెడ్డి సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా చుక్కారాములు హాజరై మాట్లాడారు మతపరమైన విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, మతోన్మాద, విద్వేష శక్తుల నుండి తెలంగాణను రక్షించుకుందమన్నారు. మత సాంప్రదాయాలను గౌరవిస్తూ, కులం పేరుతో, మతం పేరుతో జరిగే దాడులను అరికట్టేందుకు కమ్యూనిస్టు పార్టీలుగా మనం ముందు బాగానా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజలను ఐక్యం కాకుండా మతం పేరుతో విచ్ఛిన్నం చేసి తన రాజకీయ స్వలాభం కోసమే బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మెదక్ జిల్లాలో కూడా ఒక వర్గం మరో వర్గంపై దాడులకు మతోన్మాదులు ఉసిగొల్పారన్నారు. ఈ దాడులను ఎదుర్కోవాలన్న, ప్రజలకు రక్షణగా నిలవాలన్నా, వారి సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గాన్ని ఎదిరించి పోరాడేది ఎర్రజెండా, వామపక్ష పార్టీలని ఆయన అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని చెబుతూ అంబానీ, ఆదాని లాంటి బడా బాబులు మాత్రం అత్యంత ధనికులుగా మారుతున్నారని అన్నారు. ప్రజలను విభజించి పాలించాలని కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని అన్నారు. మతాలను అడ్డుపెట్టుకొని మత విధ్వంసలు సృష్టిస్తుందని, రాష్ట్రంలో కులాల పేరిట విభజించి విభేదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మతోన్మాదం అంతం కావాలంటే బీజేపీని తరిమికొట్టాలని ఎండి యూసుఫ్ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అన్నారు. పౌరుల హక్కులను కాలరాస్తుందని,గత పది సంవత్సరాలుగా పేదరికం దారిద్ర్యం నిరుద్యోగం చాలా పెరిగిపోయింది. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యిందన్నారు. జమిలి ఎన్నికలను తీసుకువచ్చే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ సదస్సులో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శిలు జలాలొద్దీన్, జయరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, రాంచందర్, సాయిలు, నర్సింలు, నాయకులు యాదగిరి, విద్యాసాగర్, నాగేశ్వర్ రావు, మహిపాల్, కృష్ణ, సిపిఐ నాయకులు మహబూబ్ ఖాన్ తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాసాల బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ...బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని , శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన వేడుకల్లో విజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చింత సాయినాథ్, కౌన్సిలర్ రామప్ప , జీవీ శ్రీనివాస్, విఠల్ ,విష్ణు , మాసుద్, రామగౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్త ఉండాలి

**సంగారెడ్డి ఎస్బిఐ బ్యాంక్ శాఖ వారి సూచన**



సంగారెడ్డి మేజర్ న్యూస్:- సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం పార్క్ సమీపం లోని ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యం లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాశ్రావు చీఫ్ మేనేజర్ గిరికుమర్ నగేష్ వార్ రెడ్డి మేనేజర్లు పద్మజ రాజేష్ దేవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు ముఖ్యంగా . సైబర్ నేరాల పట్ల ఎంతో జాగ్రత గా ఉండలని ఈ కార్యక్రమం లో సూచించారు అనధికార వెబ్సైట్ లకు దూరంగా ఉండాలని ఏట్టి పరిస్థితి లోను పాస్వర్డ్ పిన్ నెంబర్ షేర్ చేయవద్దని పేర్కొన్నారు

# శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం మంజీరా క్యాంపస్

పటాన్ చెరు మేజర్ న్యూస్...నేడు అనగా కార్తీక 4వ సోమవారం సందర్భంగా దేవస్థానం 5:00 గంటల నుండి 6:00 గంటల వరకు పార్వతి రామలింగేశ్వర స్వామి వారి అభిషేకం కుంకుమార్చన ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు గర్భాలయ అభిషేకములు ఉదయం 11 గంటలకు రామలింగేశ్వర స్వామి వారికి అన్న పూజ అనంతరం తీర్థప్రసాద వితరణ సాయంత్రం 5:30 గంటలకు , 108 కలశాభిషేకం మంగళహారతి అనంతరం అన్న ప్రసాద వితరణలి కలవు కావున భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ రామలింగేశ్వర కృపకు పాత్రులు కాగలరు... కలశ అభిషేకం లో పాల్గొనదలచిన భక్తులు ముందుగా దేవస్థానంలో గోత్రనామాలు నమోదు చేసుకోగలరు.

# ప్రజా పాలన ప్రజా కళాయాత్ర

**ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు విస్తృత ప్రచారం.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఆదివారం మెదక్ జిల్లా నిజాంపేట మండలం,కామారం మల్లు పల్లి, మిర్జాపల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటలతో విస్తృత ప్రచారం గావించారు. ప్రజా పాలన జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు జరిగింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు.రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు, పండుగలా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిద్దులు సాంస్కృతి సారధి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్యాంకర్ టైర్లు చోరీ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని రంగరాముల గుట్ట వద్ద వాటర్ ట్యాంకర్ టైర్లను దొంగలు దొంగలించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రంగరాముల గుట్ట వద్ద నిలిపిన ట్రాక్టర్ ట్యాంకర్ కు చెందిన టైర్లను గురువారం అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామపంచాయతీ అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాక్టర్ టైర్లను సైతం దొంగలించడం నేరమని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. చోరీకి పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఐదుగురికి ఉచితంగా కంటి ఆపరేషన్లు

**ఆర్ కె ఫౌండేషన్ చేయూత**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ సౌజన్యంతో గ్రామానికి చెందిన ఐదుగురికి నగరంలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేశారు. మరో ఇద్దరికి కళ్లద్దాలు అందజేశారు. ఈ మేరకు ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ రోగులను స్వయంగా తీసుకెళ్లి ఆపరేషన్లు చేసిన అనంతరం ఇంటి వద్దకు చేర్చారు. గ్రామస్తుల ఆరోగ్యాలకు ఆర్ కె ఫౌండేషన్ చేస్తున్న సేవలను గ్రామస్తులు ప్రశంసిస్తూ ఫౌండేషన్ చైర్మన్కు ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు

## తనిఖీలు సరే! చర్యలేవి?




కొండాపూర్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడాల్సిన గవర్నమెంట్ అధికారులు అక్రమార్కులకు అంటగడుతున్నారు. 'ఏనుగులు మింగేవాడికి పీనుగల పిండాకూడు' అన్నట్టుగా భూకబ్జాలు, రియల్ ఎస్టేట్ దందాలు చేసివారికి ఆఫీసర్లు అండగా నిలబడడం సిగ్గుచేటు. లక్షకు పైగా జీతాలు తీసుకునే సర్కారు ఉద్యోగులు కనీసం గవర్నమెంట్ నిబంధనలు పాటించకుంటే ఎలా అని మేధావులు ప్రశ్నిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. ఇటీవల ప్రభుత్వం మారినప్పటికి ప్రస్తుతం కూడా అదే సీన్ రిపీట్ అవుతుండడం చూస్తే ప్రభుత్వాలు,పాలకులు మారిన అధికారుల తీరు మారడం లేదనే ప్రశ్న తలెత్తుతుంది. రాజకీయ ఒత్తిడిలకు,పైసలకు కక్కుర్తి పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న గవర్నమెంట్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని వాదన వినిపిస్తోంది. 'కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపం' అన్నట్టు అధికార యంత్రాంగం వ్యవహరిస్తుంది. వివరాల్లోకి వెళితే.. కొండాపూర్ మండలంలోని మందాపూర్ గ్రామ శివారులో 101,104, 105,125,126,127,128,129 నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బహుళ అంతస్తుల నిర్మాణాలు అధికారుల బాధ్యతా రాహిత్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్నాయి. అసైన్మెంట్ భూములు అమ్మడం కొనడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ మన్సాన్పల్లి రెవెన్యూ గ్రామ శివారులో 189,190 సర్వే నంబర్లలో అసైన్మెంట్ భూమి నీ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏదేచ్ఛగా ఆక్రమించుకొని వెంచర్లోకి వెళ్లేందుకు రోడ్లు వేసుకుంటున్నారు. ఇదే కాకుండా ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకుంటున్నారు పక్కనే పట్టా భూములను కొనుక్కొని వాటి పక్కన ప్రభుత్వ అసైన్మెంట్ భూములు ఉన్న వాటిని ఆక్రమించుకొని రోడ్లు వేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూమిని ఆ గ్రామ పరిధిలోని నిరుపేదలకు వ్యవసాయం చేసుకోవడానికి అసైన్ చేస్తే ఆయా రైతులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నయానో భయానో ముట్ట జెప్పి వాటిని ఆక్రమించుకొని యదేచ్ఛగా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు. 'కుంచెడు గింజల కూలికి పోతే.. తూమెడు గింజలు దూడమేసినట్లు' అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోకనే అనేక మంది పుట్టకొస్తున్నరని ప్రజలు అభిప్రాయపడుతున్నరు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు, అక్రమ నిర్మాణాలు అంతస్తులు కూలలేదని వార్తలూ మండలంలో గుప్పుమంటున్నవి. సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రిధిర జీన్ వెంచర్ లో హైటెక్ సిటీలో మాదిరి బహుళ అంతస్తులు అపార్ట్మెంట్ లు నిర్మిస్తున్నారు. వచ్చిన కంప్లైంట్ లకు, పత్రికలో వచ్చిన కథనాలకు కంటి తుడుపు చర్యగా ఒకటి, రెండు నోటీసులిచ్చిన అధికారులు మంతనాల అనంతరం అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతుండడం పైగా పనులు జరగకుండా పంచాయతీ నుండి ఒక సెక్యూరిటీ నియమించడం గమనార్హం. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడంతో మండల జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించి విజిట్ చేయడమే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చేర్యాలలో ప్రజా సంకల్ప దీక్ష విజయవంతం చేయండి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో ఈరోజు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారు కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ అఖిలపక్ష నాయకులు వచ్చి 30 వ తారీఖు నాడు జరిగే రెవెన్యూ డివిజన్ గురించి సంకల్ప దీక్షకు మద్దతు తెలపాలని కోరగా . ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో 30వ తారీఖు నాడు జరిగే సంకల్ప దీక్షను జయప్రదం చేయాలని కోరినారు. ముఖ్యంగా రెవెన్యూ డివిజన్ గురించి కొమ్మూరిప్రతాప్ రెడ్డి గారు మూడు అంశాలు తెలియజేయడం జరిగింది. చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని. చేర్యాల అసెంబ్లీనియోజకవర్గం కావాలని. నాలుగు మండలాలు జనగామ జిల్లాలో కలుపుకుంటూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరినారు. అసెంబ్లీ నియోజకవర్గం మరియు పార్లమెంట్ నియోజకవర్గం ఒక జిల్లాలో ఉండాలని తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రెవెన్యూ డివిజన్ జేఏసీకి సంపూర్ణ మద్దతుతెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మా ఆగం రెడ్డి చేర్యాల మండల అధ్యక్షులు కొమ్మురవి పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు దాసరి శ్రీకాంత్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం కౌన్సిలర్స్ ముస్త్యాల యాదగిరి ఆడెపు నరేందర్ చెవిటి లింగం తడక లింగం తాళ్లపల్లి రమేష్ అవుసెర్ల యాదయ్య ఎండి కాజా వెలగల దుర్గయ్య నాగరాజు ప్రసాద్ అంబల బుచ్చి రాములు యూత్ కాంగ్రెస్ కర్క సంతోష్ రెడ్డి సోషల్ మీడియా అందే నాని బాబు మహేందర్ రెడ్డి ఎండి జారుద్దీన్ బుడిగ రమేష్ బండి శ్రీనివాస్ గౌడ్ ఖాతా శీను బుట్టి బిక్షపతి మిట్టపల్లి నర్సిరెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి తొల్ల రాజేశ్వరి పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు వంగ జయలక్ష్మి రేగులపల్లి విజయ గ్రామ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పెద్ద శంకరంపేటకు చెందిన రంగరి విశ్వనాథ్ శనివారం అర్ధరాత్రి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.. స్థానికుల వివరాల ప్రకారం పెద్ద శంకరంపేటకు చెందిన రంగరి విశ్వనాథ్ (48) దాదాపు గత 10 రోజుల క్రితం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి.. వెంటనే పేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి ఆసుపత్రికి తరలించారు.. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.. దాదాపు 10 రోజులుగా చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు.. అందరితో కలుపుగోలుగా ఉండే విశ్వనాథం.. సామాజిక కార్యక్రమాల్లో సైతం ముందస్తుగా ఉండడంతో ఆయన అకస్మాత్తుగా మృతి చెందడంతో పలువురు సంతాపం వ్యక్తం చేశారు.. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పీఠ పోలీసులు తెలిపారు.

# లద్నూర్ లో ట్రాక్టర్ బ్యాటరీ చోరీ



మద్దూర్/మేజర్ న్యూస్ : ట్రాక్టర్ బ్యాటరీ ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో శనివారం రాత్రి చోటు చసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెడద సత్తయ్య అనే రైతు రోజు మాదిరిగానే తన ట్రాక్టర్ ను వ్యవసాయ భావి వద్ద ఉంచి ఇంటికి వెళ్లాడు. ఆదివారం తెల్లవారుజామున వ్యవసాయ భావి వద్దకు వెళ్లి చూడగా ట్రాక్టర్ బ్యాటరీ చోరీకి గురైనట్లు గుర్తించాడు. ట్రాక్టర్ బ్యాటరీ చోరీకి గురి కావడంతో బాధిత రైతు ఆందోళనకు గురవుతున్నాడు. తాజాగా మరోసారి ట్రాక్టర్ బ్యాటరీ చోరీకి గురికావడం పట్ల ట్రాక్టర్ యజమానులు యాసంగి దున్నకాల సీజన్లో పొలాలు దున్ని బావి దగ్గర డాక్టర్ నిలిపి వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారు.

# నూతన సిఐని మర్యాదపూర్వకంగా

## కలిసిన కాంగ్రెస్ నాయకులు బంగారి గల్లా రాజ్ గోపాల్



జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. రవీందర్ రెడ్డిని మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు బంగారి గల్లా రాజ్ గోపాల్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి ఐ రవీందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో శాంతిభద్రతల స్థాపనకు కృషి చేయాలని సిఐని కోరారు. విధి నిర్వహణలో సంపూర్ణ సహకార అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజ్ కుమార్, రాకేష్, సతీష్, రాంగోపాల్, రవీందర్, రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భూలక్ష్మి అఖండ కోటి దీపారాధన

## హరిహర బ్రహ్మ శివకేశవ వార్షికోత్సవ ఆహ్వానం

-శ్రీశ్రీశ్రీ అంబికా శివయోగా మణి స్వామి జీ



రేగోడు సూర్య మేజర్ న్యూస్: ఈరోజు తేదీ. 25 సోమవారం నుండి తేదీ. 27 బుధవారం వరకు వాట్ పల్లి మండలం దుద్యాల గ్రామంలోని (శ్రీగిరి శేషాద్రినాథ్ హరిహర మహా క్షేత్రం సర్వేశ్వరాపురం)లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీశ్రీశ్రీ అంబిక శివయోగ మణి స్వామీజీ ఆదివారం భక్తులకు పిలుపునిచ్చారు. స్వామీజీ మాట్లాడుతూ ఈనెల 27 తేదీ బుధవారం రోజున మహిమాన్విత మహర్నవ ఆకాశ జ్యోతి ప్రజ్వలన అఖండ కోటి దీపారాధన జాతర ఉత్సవం పూజ్య శ్రీ యతీశ్వరుల అమృత హస్తములతో లోక కళ్యాణార్థం ధర్మరక్షణ అర్థం పృథ్వి శాంతి, విశ్వ శాంతి కొరకు మహా పుణ్య కార్యక్రమం దైవ నిర్ణయం తో జరుపబడును కావున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వామీజీ భక్తులకు పిలుపునిచ్చారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

## మాల మహానాడు నాయకుడు అలిబిల్లి నర్సింగరావు



మేజర్ న్యూస్,నంగునూర్: ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ జరపడం రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు జిల్లా కన్వీనర్ అల్లిబిల్లి నర్సింగరావు అన్నారు. నంగునూరులో ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా కన్వీనర్ అల్లిబిల్లి నరసింహారావు మాట్లాడుతూ 2024 ఆగస్టు ఒకటవ తేదీన వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు విషయంలో మాలలపై జరుగుతున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని చెప్పారు. 2024 డిసెంబర్ 1 వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జనకు ఇంటికి ఒకరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల శాఖ అధ్యక్షుడు దాసరి రమేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడు రాగుల కృష్ణ, నాయకులు బడే రాజయ్య, రాగులు ఎల్ల దాసు, పులి రవి, మహేందర్, బడే సాంబయ్య, రాగుల అశోక్, నరేష్, ప్రమోద్, కల్లాటి రమేశ్, కిషోర్, బోడ నాగరాజు, రమేశ్, దాసరి పెంటయ్య, సాయి శ్యామ్, బడే నరేశ్, నీల చందు, ఎడ్ల అఖిల్, వినయ్, సంతు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -ఎస్సై పోచయ్య

రేగోడు సూర్య మేజర్ న్యూస్: మూడవ నమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని శాస్త్రీయ సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ఎస్సై పోచయ్య,సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్ లు అన్నారు.పై అధికారుల ఆదేశానుసారం ఆదివారం రేగోడు





కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మూఢనమ్మకాలపై విద్యార్థినీయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగ స్వాములను నమ్మి మోసపోవద్దని, సైంటిఫిక్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థినీయులకు అవగాహన కల్పించారు. బాల్యవిహాలు నేరమని వాటి వల్ల చాలా అనర్థాలు జరుగుతాయని అవగాహన సదస్సులో విద్యార్థినీయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది.పాఠశాల ప్రత్యేక అధికారిని స్వయంప్రభ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మానవత్వం చాటుకున్న ఎస్సై పోచయ్య: మతిస్థిమితం లేని వ్యక్తి నీరసంగా పడి ఉండడంతో గమనించిన స్థానిక ఎస్సై పోచయ్య తన వానాన్ని ఆపి అతనికి వివరాలు అడగగా చెప్పకపోవడంతో మతిస్థిమితం లేని వ్యక్తికి పండ్లు ,తాగడానికి వాటర్ బాటిల్ ను ఇచ్చారు. ఎస్సై స్పందించిన తీరుపై మతిస్థిమితం లేని ముఖంలో సంతోషాన్ని గమనించిన స్థానికులు ఎస్సై పోచయ్య పై ప్రశంసల జల్లు కురిపించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్

- డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి
- జిల్లాలో చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎంకి వివరించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సర్వే పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. వలస కుటుంబాలు డోర్ లాక్ కుటుంబాలను గ్రామాలకు పిలిపించి సర్వే జరుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో, సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఇతర జిల్లా ఉన్నతాధికారులు ఆయా మండలాలలో పర్యటించినప్పుడు తరచూ సంక్షేమ వసతి గృహాలను, సంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసేలా ఆదేశించినట్లు తెలిపారు. తనిఖీ సమయంలో భోజనం చేసేలా, కిషన్ షెడ్డు, వంట సామాగ్రి పరిశీలించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. అన్ని సంక్షేమ వసతిగృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## రెవెన్యూ డివిజన్ సాధన సంకల్ప దీక్ష కరపత్రం ఆవిష్కరణ



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ఈ నెల 30న చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివారం దూల్మిట్ట మండల కేంద్రంలో మండల జేఏసీ కన్వీనర్ సుందరగిరి భాస్కర్ అధ్యక్షతన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మద్దూర్ మండల మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి హాజరై నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన లక్ష్యంగా ఈ నెల 30న చేపట్టిన రెవెన్యూ డివిజన్ సాధన సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ దీక్షను విజయవంతం చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు కర్షకులు యువజన సంఘాలు విశ్రాంత ఉద్యోగులు మండల ప్రజలు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ దూల్మిట్ట చేర్యాల కొమరవెల్లి మండలాల జేఏసీ కన్వీనర్ చెట్కూరి కమలాకర్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల లో భక్తుల సందడి



పాపన్నపేట మేజర్ న్యూస్:పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయం ఆదివారం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరా నది పాయలలో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో అమ్మవారి దర్శనానికి కొంత సమయం పట్టింది.కొంత మంది భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి తలనీలాలు,బోనాలు సమర్పించి వివిధ రూపాలలో తమ మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్యాలతో డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కోరికలు తీర్చే తల్లిగా భావించి చల్లగా చూడు దుర్గమ్మ అంటూ భక్తులు వేడుకున్నారు కార్తీక మాసం ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ రవి కుమార్ ప్రతాపరెడ్డి శ్యామ్ బ్రహ్మాచారి తదితరులు ఏర్పాట్లు చేశారు పాపన్నపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



పాపన్నపేట మేజర్ న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మే- ర కు... ఆదివారం సాయంత్రం ఏడుపాయల కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 11మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.ఆయన మాట్లాడుతూ...వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆదివారం భక్తుల భద్రత దృష్ట్యా ఏడుపాయల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏఎస్సై రమేష్, కానిస్టేబుళు బస్వరాజు, వెంకటేష్, హొంగార్డు మల్లేశం, తదితరులున్నారు.

# పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలి

## ● జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి : ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి/మేజర్ న్యూస్....పత్రికలు ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఎమ్మెల్సీ అన్నారు. జగదేవపూర్ మండలంలోని కొండపోచమ్మ దేవాలయం వద్ద ఆదివారం నాడు గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ జైనుల అబుద్దిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక రంగం అనేది కత్తి మీద సాము లాంటిదనీ అన్నారు. నేటి దినపత్రిక సూర్య ఎన్నో ఒడుదురుకులు ఎదుర్కొంటూ 17 వసంతాలు పూర్తి చేసుకొని 18వ వసంతంలోకి అడుగుపెడుతున్న సూర్య యజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వాలు చేపట్టే పథకాలను ప్రజలకు చేరువయ్యేలా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే విధంగా పాత్రికేయులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వాలకు అందుబాటులో ఉంటూ సేవలందించే జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి అందిస్తానని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. తదనంతరం మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎం.సి రాజమౌళి గుప్తా లను ఉమ్మడి మెదక్




జిల్లా బ్యూరో సురేందర్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మండల విలేకరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో కాట శ్రీనివాస్ గౌడ్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం 112 డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో సుజయ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు.

# మంచి నీటి సమస్య లేకుండా చూడటమే మా లక్ష్యం కౌన్సిలర్ శ్రీమతి శ్రీ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి



దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ చెల్లాపూర్ రెండవ వార్డ్ మంచి నీటి సమస్య ఉందని గ్రహించిన కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అడుగగానే బోరుకొరకు నిధులు కేటాయించి ఆదివారం రోజున కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి బోరు బండి కి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డ్ ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చూడటమే మా బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ వార్డ్ అధ్యక్షులు దుబ్బాక రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు

**- జిల్లాలో ఇప్పటివరకు 1.10 - లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు. - రైతుల ఖాతాలలో సుమారు రూ.160 కోట్లు జమ. - విధిగా సంక్షేమ వసతిగృహాలు ,పాఠశాలలను తనిఖీలుచేయాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**



సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి.. జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు , మార్కెటింగ్ శాఖ అధికారులు , ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో ధాన్యం కొనుగోళ్లు, సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల పై కలెక్టరేట్లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,10,000 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. రైతులు ఖాతాలో సుమారు 160 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది అన్నారు. సన్న రకం ధాన్యానికి వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో పత్తి 3.48 లక్షల ఏకర్లలో పత్తి పంట పండింది . దాదాపు 11. 50 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చే అవకాశం వుంది . ఇప్పటివరకు 1. 5 అధికారులు లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ని కొనుకోలు చేయడం జరిగిందని తెలిపారు . జిల్లాలో 22 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. జిన్నింగ్ మిల్ తనిఖీలు చేయాలని , పత్తి రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు . సి సి ఐ ఇబ్బందులు గుర్తించి పరిష్కరించాలన్నారు మాయిచ్చరు ఎఫెక్టివ్ ప్రకారం ఉండేలా చూడాలి రైతులకు పేమెంట్స్ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు .ఇతర జిల్లాల్లో వసతి గృహాలలో , పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు తాసిల్దార్ ఎంపీడీవోలు విధిగా సంక్షేమ వసతిగృహాలు ,పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు . ప్రభుత్వం ఇటీవలే డైట్ చార్జెస్ పెంచారని అన్నారు . నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తేసులోవాలని తెలిపారు . పాఠశాలల్లో మధ్యాన్నం భోజనసమయంలో తనికీలు నిర్వహించి , విద్యార్థిలతో కలిసి భోజనం చేయాలనీ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ,వసతి గృహాల్లో ఎక్కడ వంట చేస్తున్నారు ,వంటగది వంటగది స్థితి ఎలా ఉంది వంట సరుకులు ఎలా బియ్యం ఎలా భద్రపరుస్తున్నారు? వంటివి ప్రత్యేకతనిఖీలు చేయాలి. వండిన భోజనం ఎలా ఉంది , నీళ్ల సాంబారు, కూరగాయలు లేని కూరలు వండితే చర్యలు తీసుకోవాలి . పాఠశాల వసతి గృహాల్లో టాయిలెట్స్ పరిస్థితిలో అధ్యయనం చేయాలి. పాఠశాలన్నిటికీ మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్. మనోజ్ డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్ , డి ఏం డి సి ఎస్ , కొండలరావు , పౌరసరఫరాలశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , అదనపు పి డి డి ఆర్ డి ఏ జంగారెడ్డి , ఆర్డీవోలు, తాసిల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# చికోడ్ విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్: మండల పరిధిలోని చీకోడు జిల్లా పరిషత్తు హై స్కూల్ పాఠశాల విద్యార్థులు కె భువన,ఎస్ భావన ఇద్దరు ఈ నెల 2వ తేదిన గజ్వేల్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయీ ఎస్ జిఎఫ్ అండర్-17 నెట్ బాల్ ఎంపికలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికాయ్యారు.ఎంపిక అయినా క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. జానకిరాములు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ప్రాథమిక పాఠశాలల బలోపేతంతోనే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ




సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రభుత్వ విద్య బలోపేతం చెందాలంటే ప్రాథమిక పాఠశాలల బలోపేతం అత్యంత ఆవశ్యకమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో టీఎస్ యుటిఎఫ్ ఐదవ మహాసభలు ఘనంగా జరిగాయి.మహాసభల ప్రారంభంలో ఎస్ టి ఎఫ్ ఐ,టీఎస్ యుటిఎఫ్ జెండాలను సీనియర్ నాయకులు సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు ఎస్కే వలిహమ్మద్ ఆవిష్కరించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని 2014 నుండి డిమాండ్ చేస్తున్నప్పటికీ నేటి వరకు నెరవేరడం లేదన్నారు. ఈ ప్రభుత్వమైనా చొరవ చూపి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.అలా చేస్తేనే తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలుగుతుందన్నారు.ప్రస్తుతం ఉన్న ఖాళీలను మరొక డీఎస్సీలో నియామకం చేసి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు.అనంతరం ఎన్నికల అధికారిగా మహాసభలకు విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమానమైన పనికి సమాన వేతనం అందక నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు.ఇప్పటికైనా రాష్ట్రంలో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధి అందరికీ మినిమం టైం స్కేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా విద్యార్థుల మానసిక వికాసానికి ఆటంకంగా మారిన గురుకులాల పని వేళలను మార్పు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ బిట్లు జిల్లా అధ్యక్షులు ఎస్కే వలి,హేమంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి,జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, కోశాధికారి ఎం.కృష్ణ,కేజీబీవీల కార్యదర్శి సావిత్రి,నాగదేవత, హర్షియా,జిల్లా కార్యదర్శులు జి వెంకట కిరణ్,ప్రశాంత్ కుమార్, కనకరాజు,ఎల్ యాదయ్యా, శివలింగం,గిరిబాబు,ఎం రవీందర్,మహేశ్వరీ,మమత,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పది వేల అర్థిక సహాయం

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు,

### ఫార్మర్స్ ఫస్ట్ చైర్మన్ చక్రధర్ గౌడ్



మేజర్ న్యూస్,నంగునూర్: నంగునూరు గ్రామానికి చెందిన నెల్లుట్ల జనార్ధన్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు.నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ ఫోన్ లో సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ చైర్మన్ చక్రధర్ గౌడ్ దృష్టికి తీసికెళ్లారు. తక్షణమే చక్రధర్ గౌడ్ మృతిని కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నంగునూరు కాంగ్రెస్ నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పురుషుల ఆరోగ్యంపై అవగాహనకు ఎంఓ వాక్, నిర్వహించిన ఏఐఎన్‌యూ హైటెక్ సిటీ




హైదరాబాద్,మేజర్ న్యూస్: పురుషుల ఆరోగ్యం, వ్యాధి నివారణ చర్యలు, సకాలంలో స్క్రీనింగ్, చికిత్స ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే లక్ష్యం తో నవంబర్ 24 ఆదివారం ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) హైటెక్ సిటీ బ్రాంచి నుంచి సైబర్ టవర్స్ జంక్షన్ రోడ్డు వరకు నిర్వహించిన వాకథాన్ కార్యక్రమంలో 400 మందికి పైగా ఆరోగ్య ఔత్సాహికులు, సంరక్షకులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

మవంబర్: పురుషుల ఆరోగ్య అవగాహన మాసం సందర్భంగా ఈ వాకథాన్‌ను ఏఐఎన్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. హైటెక్ సిటీలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ వైద్యులు ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. 400 మంది వాలంటీర్లతో కిలోమీటర్ల దూరం ఉత్సాహంగా నడిచారు. జీవనశైలి వ్యాధులు, ప్రోస్టేట్ క్యాన్సర్, వృషణ క్యాన్సర్ వంటి యూరాలజికల్ క్యాన్సర్లపై దృష్టి సారించి పురుషుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ వాకథాన్ లక్ష్యం. ఏఐఎన్‌యూ హైటెక్ ఆసుపత్రి రోడ్డు నుంచి సైబర్ టవర్స్ జంక్షన్ వరకు వెళ్లి, తిరిగి ఆస్పత్రికి చేరుకున్నారు.

ప్రపంచంలోని 112 దేశాలలో పురుషులలో అత్యంత ఎక్కువగా వచ్చే క్యాన్సర్లలో ప్రోస్టేట్ క్యాన్సర్ ఒకటి. మొత్తం క్యాన్సర్లన్నింటిలో 15% ఇదే ఉంటుంది. ఇతర క్యాన్సర్లతో పోలిస్తే కొంత అసాధారణమైనప్పటికీ, వృషణ క్యాన్సర్ గణనీయమైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా 15 నుంచి 35సంవత్సరాల వయస్సు గల యువకులకు ఈ వ్యాధి ఎక్కువగా వస్తోంది. దీన్ని ముందుగా గుర్తించడం,సరైన చికిత్స చేయించడం చాలా ముఖ్యం. దేశంలో ఈ రకమైన క్యాన్సర్ ప్రాబల్యం, దానివల్ల వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకుని, పురుషుల ఆరోగ్యం, ముందస్తు స్క్రీనింగ్ ప్రాధాన్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏఐఎన్‌యూ హైటెక్-సిటీ ఒక ముందడుగు వేసింది. ఈ రకమైన వాకథాన్ పురుషుల ఆరోగ్యంపై దృష్టి పెడుతుంది.

ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. మల్లికార్జున మాట్లాడుతూ, “ప్రోస్టేట్, వృషణ క్యాన్సర్లు 20 నుంచి 50 సంవత్సరాల వయస్సు మధ్యలో గల పురుషులకు వచ్చే అవకాశం చాలా ఎక్కువ. వృద్ధులలో ప్రోస్టేట్ క్యాన్సర్, యువకులు, వృద్ధులు ఇద్దరిలో వృషణ క్యాన్సర్ కనిపిస్తోంది. చాలా మంది పురుషులు తరచు మూత్రవిసర్జన, మూత్రంలో రక్తం లేదా వృషణ పరిమాణంలో మార్పుల్లాంటి ముందస్తు హెచ్చరిక సంకేతాలను పట్టించుకోరు. ఈ లక్షణాలను గుర్తించి, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకుంటే.. చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయి అని తెలిపారు. ఒత్తిడితో కూడిన

## పురుషుల ఆరోగ్య అవగాహన మాసం సందర్భంగా హెల్త్ వాక్ నిర్వహణ






జీవనశైలి పురుషుల మానసిక, శారీరక ఆరోగ్యంపై దృష్టిపెట్టాల్సిన ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. మానసిక ఒత్తిడి వల్ల శారీరక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటిలోనే ప్రోస్టేట్ సంబంధిత సమస్యలూ ఉంటాయి. వీటివల్ల మొత్తమ్మీద ఆరోగ్యం, విశ్వాసం, జీవననాణ్యత ప్రభావితం అవుతాయి. రోబోటిక్ శస్త్రచికిత్సలు, మినిమల్లీ ఇన్వేజివ్ విధానాల్లాంటి చికిత్సలలో పురోగతి ప్రోస్టేట్ ఆరోగ్యాన్ని కాపాడడం సులభతరం చేసింది, విశ్వాసాన్ని పునరుద్ధరించింది. తక్కువ దుష్ప్రభావాలు, వేగంగా కోలుకోవడంతో మెరుగైన జీవన నాణ్యత ఉంటోందని చెప్పారు.సీఈఓ సందీప్ గూడూరు మాట్లాడుతూ,అధునాతన రోగనిర్ధారణ, చికిత్సా పద్ధతుల యుగంలో ప్రారంభదశలోనే రోగ నిర్ధారణ,చికిత్స చేయడం సాధారణంగా మారింది. అయితే.. పురుషుల ఆరోగ్యం విషయంలో మాత్రం ఇంకా అవగాహన పెరగాల్సి ఉంది. పురుషుల ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి, ముఖ్యంగా ప్రోస్టేట్ క్యాన్సర్, వృషణ క్యాన్సర్, మానసిక ఆరోగ్యం, ఆత్మహత్య నివారణపై దృష్టి సారించడానికి ఆస్ట్రేలియాలో 2003 లో ప్రారంభమైన అటువంటి వార్షిక ప్రపంచ కార్యక్రమమే మవంబర్. యూరాలజికల్ సమస్యలకు ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో ఏఐఎన్‌యూకు బలమైన నిబద్ధత ఉంది. అందువల్ల అటువంటి సందర్భాలను గుర్తించడం, అందరికీ తెలియజేయడం చాలా ముఖ్యమని మేము భావిస్తున్నాము” అన్నారు.

# యాంటీబయాటిక్స్ ఇష్టానుసారంగా వాడొద్దు

## ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి మైక్రోబయలాజిస్ట్ డాక్టర్ ఆర్సీ బిలోరియా సూచన



హైదరాబాద్,మేజర్ న్యూస్: కాస్త దగ్గు వస్తున్నా, గొంతులో ఇబ్బంది అనిపించినా, జ్వరం తగ్గకపోయినా చాలామంది నేరుగా మందుల దుకాణానికి వెళ్లి షాపు వాళ్లు ఇచ్చిన యాంటీ బయాటిక్స్ కొనుక్కుని వాడేస్తారు. పైగా అది కూడా పూర్తి కోర్సు కాకుండా ఒకటి లేదా రెండు రోజులు వాడి మానేస్తారు. దీనివల్ల ఇక యాంటీ బయాటిక్స్ అనేవి వివిధ రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా ,ఫంగై, పరాన్న జీవుల మీద పనిచేయడం మానేస్తాయి. దీన్నే యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అంటారు. ప్రపంచ యాంటీమైక్రోబయల్ అవగాహన వారోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా నవంబర్ 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఏఎంఆర్ గురించి ప్రజలు, వైద్యులు, ప్రభుత్వ పెద్దల్లో అవగాహన పెంచి, ఏఎంఆర్ మరింత విస్తరించకుండా నియంత్రించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ వారోత్సవాల నేపథ్యంలో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి కి చెందిన మైక్రోబయలాజిస్ట్ డాక్టర్ ఆర్సీ బిలోరియా ఈ విషయం గురించి మీడియాతో మాట్లాడుతూ, పలు సూచనలు చేశారు. ఏఎంఆర్ వల్ల ఇన్ఫెక్షన్లు ఒక పట్టాన తగ్గవు, వ్యాధులు విపరీతంగా వ్యాపించే ప్రమాదం ఉంటుంది. పలురకాల యాంటీబయాటిక్స్‌కు లొంగని జీవుల ను మల్టీడ్రగ్ రెసిస్టెంట్ జీవులు, సూపర్ బగ్స్ అంటారు. ప్రపంచంలోని టాప్10 ఆరోగ్య ముప్పుల్లో ఒకటిగా ఏఎంఆర్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. 1990 నుంచి ప్రతి యేటా సుమారు 10 లక్షల మంది ఏఎంఆర్ వల్ల మరణిస్తున్నారు. ఇప్పటికీ సరైన చర్యలు తీసుకుని దీన్ని నియంత్రించకపోతే 2050 మధ్య 4 కోట్ల మంది ఇన్ఫెక్షన్లతో మరణిస్తారని గ్లోబల్ రీసెర్చ్ ఆన్ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ పరిశోధనలో తేలింది. ఏఎంఆర్ వల్ల చికిత్స సమర్థత తగ్గుతుంది, రోగులు ఆస్పత్రిలో.. ఐసీయూలో ఎక్కువ కాలం ఉండాలి. వైద్యం ఖర్చు పెరిగిపోతుంది, ఒకరి నుంచి మరొకరికి మల్టీడ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా వ్యాపిస్తుంది.

యాంటీబయాటిక్స్ ఇష్టారాజ్యంగా వాడడమే ఏఎంఆర్‌కు ప్రధాన కారణం అని తెలిపారు. వైద్యులు చెప్పకుండా తమంతట తామే మందుల దుకాణాలకు వెళ్లి ఏదో ఒక యాంటీబయాటిక్ కొని తెచ్చుకుని పూర్తికాలం వాడకపోవడం ఇకనైనా మానుకోవాలి. ఏరకం సమస్యకు ఏ యాంటీ బయాటిక్ వాడాలో వైద్యులు సూచిస్తారు. వాటిని అదే మోతాదులో వాళ్లు చెప్పినన్ని రోజులు వాడాలి. దీనివల్ల భావితరాలకు ప్రాణాలు కాపాడే యాంటీబయాటిక్స్‌ను అందుబాటులో ఉంచినట్లవుతుంది. లేకపోతే అవి ఇక పనిచేయడం పూర్తిగా మానేస్తాయి. వైద్యులను డిమాండ్ చేసి యాంటీబయాటిక్స్ రాయించుకోవద్దు. ఎక్కువ రోజులు వాడొద్దు. వేరేవారికి రాసిన మందులు మనం వాడడం మంచిది కాదు.దానివల్ల వ్యాధి పెరిగి, దుష్ప్రభావాలు కూడా కలగొచ్చు. ఎప్పటికప్పుడు చేతులు సబ్బు, నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. దగ్గినా, తుమ్మినా చేతులు గానీ కర్చీఫ్ గానీ అడ్డుపెట్టుకోవాలి. ఎక్కువ మంది జలుబు, దగ్గు, జ్వరం, బ్రాంకైటిస్, ఆయాసం, గొంతునొప్పి లాంటివాటికి యాంటీబయాటిక్స్ కొనుక్కుని వాడేస్తారు. కొందరు రోగులు తమ ఆర్థిక పరిస్థితి కారణంగా పూర్తి కోర్సు వాడకుండా కొంతే తీసుకుంటారు. అలాగే ఆస్పత్రిలో కూడా పూర్తి కాలం ఉండానికి తగినంత డబ్బు లేక ముందే డిశ్చార్జి అయిపోతారు. కానీ దీనివల్ల కూడా ఇన్ఫెక్షన్లు పూర్తిగా తగ్గకుండా.. యాంటీబయాటిక్స్ వాడినా లొంగని పరిస్థితి ఏర్పడుతుంది. జలుబు అనేది వైరల్ ఇన్ఫెక్షన్. దాంతోపాటు వైరస్ వల్ల వచ్చే డయేరియా కూడా దానంతట అదే తగ్గిపోతుంది. యాంటీబయాటిక్స్ అనేవి బ్యాక్టీరియా మీద పనిచేస్తాయి గానీ వైరస్‌ల మీద ప్రభావం చూపించవు. అందువల్ల జలుబు, డయేరియాలకు ఇవి వాడకూడదు. చాలావరకు బ్యాక్టీరియాలను టీకాలు నిరోధిస్తాయి. టీకాలు తీసుకుంటే ఇక చాలావరకు యాంటీబయాటిక్స్ వాడాల్సిన అవసరమే ఉండదు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సామాన్య ప్రజలకు ఆసరా -కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో సహాయపడుతుందని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ సాయిరాం నగర్ కాలనీ చెందిన బాలమణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది అట్టి ఆసుపత్రి బిల్లులతో కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని మంజూరైన 39 వేల రూపాయల చెక్కును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుసం శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకట్, బాలరాజ్ పాల్గొన్నారు.

## ఈ తరం వైద్యులకు మార్గదర్శి డా.బి.కె.కుమార్

### -హెచ్.ఎం.ఎ.టి. అధ్యక్షుడు డా.కె.గోపాలకృష్ణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్. ఎం. ఎ.టి ) ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ప్రముఖ హోమియో వైద్యుడు డా.బి.కె. కుమార్ స్మారక ఉపన్యాసంను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ డా. బి.కె.కుమార్ తన చివరి ఘడియల వరకు హోమియోపతి వైద్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా హెచ్.ఎం.ఎ.టి ద్వారా ఉచిత హోమియో వైద్య సేవలతో విశేష కృషి చేసి పేరు ప్రఖ్యాతులు గడించారని , ఈ తరం వైద్యులకు ఆదర్శమని కొనియాడారు. డా.బి.కె. కుమార్ కుటుంబ సభ్యులు ఆయన పేర ఈ స్మారక ఉపన్యాసం నిర్వహించడానికి అందిస్తున్న సహాయ , సహకారాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా బీకే కుమార్ కుమార్తె ఆనంద గౌరీని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ ,డా.ఎన్.యస్. రఘురాం , హెచ్.ఎం. ఎ.టి. లో నిరంతరం జరిగే ఒ. పి మరియు స్పెషాలిటీ క్లినిక్ వైద్య సేవలతో పాటు , ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆటిజం , అటెన్షన్ డిఫెక్టివ్ డిజార్డర్ మరియు అటెన్షన్ డిఫెక్టీవ్ హైపర్ ఆక్టివ్ డిజార్డర్ ల చికిత్స గురించి ఆంత్రపోసఫీ థిరపిస్ట్ శిల్పిక తురాఖీయ , క్రేనియో సాక్రల్ థిరపిస్ట్ కిరణ్ తురాఖియా , టాక్ థిరపిస్ట్ కృష్ణప్రియ సాంప్రదాయ చికిత్సలతో పాటు ఇతర సహాయక చికిత్సల ప్రయోజనాల గురించి వారి అనుభవాలను తెలియజేసారు. హెచ్.ఎం. ఎ.టి.పరిశోధక విభాగం అయిన ఐ.సి.ఆర్.హెచ్. డైరెక్టర్ డా.వేణుగోపాల్ గౌరి స్పీకర్ లు మాట్లాడిన అంశాల పై విశ్లేషాత్మక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎం. ఎ.టి. గవర్నింగ్ సభ్యులు , ప్రాక్టీషనర్లు , స్పాన్సర్, ఆనంద గౌరి తదితరులు పాల్గొన్నారు. డా. చాముండేశ్వరి వ్యాఖ్యానం చేయగా, సంయుక్త కార్యదర్శి డా. గౌతం రాళ్ళబండి వందన సమర్పణ తో కార్యక్రమంను ముగించారు.

## విజయవంతమైన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కృతజ్ఞతా సభ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో ల్యాబ్ టెక్నీషియన్ శాశ్వత ఉద్యోగులుగా నియమిం పబడిన అందరూ ఆదివారం గాంధీ మెడికల్ కాలేజ్ అలుమ్ని హాల్ లో నందు కృతజ్ఞతా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం , డా. బల్మూరి వెంకట్ లు హాజరై మాట్లాడారు. ఇలాంటి కృతజ్ఞతా సభ నిర్వహించటం మంచి ఆనవాయితీ అని, వీరంతా గత ఏడు సంవత్సరాలుగా పోరాడి కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులుగా నియామక పత్రాలు అందుకోవడం సంతోషదాయకం అన్నారు. మీరంతా ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వేడుకల నిర్వాహకులైన విజయ్ కుమార్, వెంకటపతి, స్రవంతి, రహీం, విజయరాజ్ ,జనార్దన్, రామారావులు తమకు అండగా నిలిచిన అతిథులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డా. పుట్ల శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి, మంచాల రవీందర్, సుదర్శన్, హరినాథ్, మహ్మద్ సలీం , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో.. పేదలకు అన్నదానం, మహిళ కార్మికులకు చీరలు పంపిణి



### పేదల సంక్షేమమే 'ఎంఎస్ఎస్ఓ' ధ్యేయం : మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమ మే 'ఎంఎస్ఎస్ఓ' ధ్యేయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. పేదల సేవలోనే తనకు నిజమైన సంతృప్తి ఉందని, భవిష్యత్ లోనూ ఆ దశగానే ఎంఎస్ఎస్ ఓ ఆర్గనైజేషన్ ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో తన మనవడు మైనంపల్లి క్రియాన్ష్ జన్మదినం సందర్భంగా మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ఎంఎస్ఎస్ ఓ) ఆధ్వర్యంలో ఆదివారం
జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం ఆటో రిక్షా మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి వారందరి సమక్షం లో కేక్ కటింగ్ చేసి తినిపించారు. అనంతరం పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, బీకె శ్రీనివాస్, గుండా నిరంజ న్, ఎస్ ఆర్ ప్రసాద్, సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్,పిట్టల నాగ రాజు,సిరిగిరి రాజు,సురేష్ సింగ్, బాబు, సత్య నారాయణ, నరేందర్ గౌడ్,పీవీ సత్య నారా యణ, బాలరాజు యాదవ్, అగమయ్య, ఫరీద్,సయ్యద్ మబ్బు, కన్నా, అజమ్, నిర్మల, లాస్య,లక్ష్మి,మహాలక్ష్మి, చెన్నారెడ్డి, సురేష్ సింగ్ కన్నెమల్ల నాగరాజు, మోసిన్, వినయ్ గౌడ్, గ్యార ప్రవీణ్,కిషోర్, హరిగౌడ్ తదితరు లు పాల్గొన్నారు

# మధిర సత్యనారాయణను సత్కరించిన అరుంధతీ సేవా మండలి ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃజియాగూడ ఇమాంపురాలోని నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,సలహాదారులు వై. యాదయ్యలను చుడిబజార్‌లోని అరుంధతి సేవా మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన దసరా-దీపావళి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మధిర సత్యనారాయణ,యాదయ్యలను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మధిర సత్యనారాయణ ,ప్రత్యేకంగా గత ఎన్నో సంవత్సరాలుగా అరుంధతి సేవా మండలి ద్వారా సేవలు అందిస్తున్న అధ్యక్షులు మిద్దె కృష్ణను ఘనంగా సత్కరించారు.

# కిడ్నాప్‌కు గురిఅయిన నెల రోజుల మగ శిశువును క్షేమంగా తల్లి చెంతకు చేర్చిన నాంపల్లి పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జహీరాబాద్ ప్రాంతానికి చెందిన బాలింత హసీనా బేగంకు పుట్టిన మగ శిశువుకు జాండీస్ రావడంతో, వైద్యంకోసం గత నెల నిలోఫర్ ఆసుపత్రికి తరలించిన మగ శిశువును కొందరు నిందితులు నాటకీయ ఫక్కీలో నాంపల్లి పోలీసులు కిడ్నాప్ చేరనుంచి మగ శిశువును రక్షించి, ఆదివారం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు శిశువు తల్లిని పిలిపించి,నెల రోజుల మగ శిశువును అప్పగించినట్లు సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....జహీరాబాద్ శైకాపూర్‌కు చెందిన హసీనా (27),గఫూర్ దంపతులకు గత నెల 25వ తేదిన మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువు పుట్టగానే జాండీస్ సోకడంతో,స్థానిక డాక్టర్ల సలహా మేరకు శిశువు దంపతులు వైద్యంకోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ఈనెల 23వ తేదిన సాయంత్రం 4.13 గంటల సమయంలో ఓ నల్ల బుర్ఖా ధరించిన మహిళా నాటకీయ ఫక్కీలో ఆరోగ్య శ్రీ వార్డునుంచి తానే మగ శిశువు తల్లినని,తన శిశువును డిశ్చార్జీ చేయాలంటూ పేపర్‌మీద సంతకంపెట్టి,నెల రోజుల మగ శిశువును కిడ్నాప్ చేసి అక్కడినుంచి పరారీ అయినట్లు పోలీసులు తెలిపారు. ఈలోగా మగ శిశువు తల్లి వచ్చి వార్డులో చూడగా, తన బిడ్డ కనిపించకపోయేసరికి,ఆమె వెంటనే డాక్టర్లవద్దకు వెళ్ళి ఆరా తీయగా, ఇంతకుముందు నల్ల బుర్ఖా ధరించిన మహిళావచ్చి,తానే శిశువు తల్లినంటూ డిశ్చార్జీ పేపర్‌మీద సంతకంపెట్టి,శిశువును తీసుకెళ్ళిందని తెలపడంతో, ఒక్కసారిగా ఆ మహిళా తీవ్ర షాక్‌కు గురిఅయి,వెంటనే నాంపల్లి పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న నాంపల్లి పోలీసులు కిడ్నాప్‌కు గురిఅయిన మగ శిశువు ఆచూకికోసం ఏకంగా ఐదు టీమ్‌లను ఏర్పాటు చేసి,మాసబ్‌ట్యాంక్‌వరకుగల అన్ని సి.సి. కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా,అందులోనుంచి ఓ క్లూ లభించడంతో, ఆ క్లూ ఆధారంగా తమ పోలీసులు ఆ క్లూస్‌లో ఓ టి.వి.ఎస్.ఎక్స్ ఎల్. -100 -టి.ఎస్.13 ఈక్యూ-9216గల వాహనంమీద మగ శిశువును నిందితులు తరలించుకుని,బెంగుళూర్ నేషనల్ హైవే రోడ్డు ప్రయాణిస్తున్నట్లు తెలియడంతో, వెంటనే ఈ సమాచారాన్ని సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ స్పందించి,గద్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నట్లు తెలియడంతో, గద్వాల్ డి.సి.పి.కి సమాచారం అందించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా మానోపాడు,ఉండవల్లి ఎస్. పుట్టా మహేష్ గౌడ్,ఉండవల్లి ఎస్.ఐ.చంద్రకాంత్‌లు మాటూవేసి ఉండగా,మగ శిశువును కిడ్నాప్ చేసిన నిందితులు మారుతి ఓమ్నీ వాహనం నెం.ఎపి-28-ఎవి-0785 పుల్లూరు టోల్ ప్లాజావద్ద వాహనం ఆగినప్పుడు ఆ వాహనంలో నెల రోజుల మగ శిశువు కనబడడంతో, అక్కడి పోలీసు సిబ్బంది వెంటనే ఆ శిశువు ఫోటోను తీసి,శిశువు తల్లికి పంపడంతో,ఆ శిశువు తన బిడ్డయే అని తెలపడంతో, ఒక్కసారిగా,అక్కడి ఎస్.ఐ.లు కిడ్నాప్‌కు పాల్పడిన నిందితులను పట్టుకుని నాంపల్లి పోలీసులకు సమాచారం అందించగా, ఎస్.. సాయికుమార్ పోలీసు బృందం పుల్లూరు టోల్ ప్లాజాకువెళ్ళి నిందితులను అరెస్టుచేసి,ఆదివారం ఉదయం మగ శిశువును తీసుకువచ్చి,నిందితులను అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్ తెలిపారు. మగ శిశువును ఆసుపత్రినుంచి కిడ్నాప్‌కు ప్రయత్నించిన వారిలో నిందితులు ఏ.పి. అనంతపూర్‌లోని ముడిగుబ్బకు చెందిన షాహీన్ బేగం (28),ఫస్ట్‌ల్యాసర్ ఇందిరానగర్‌లోని పోచమ్మ బస్తీకి చెందిన అబ్దుల్లా అలియాస్ వెంకటేష్ (35), ఇదే ప్రాంతంలో నివసిస్తున్న రేష్మా అలియాస్ రేణుక (30)లుకల్సి మగ శిశువును కిడ్నాప్ చేసిన వారిలో ప్రధాన నిందితులని,వీరందరిని అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కిడ్నాప్‌కు గురిఅయిన మగ శిశువును క్షేమంగా కేవలం ఒకే రోజులో శిశువు తల్లికి అప్పగించడంలో మంచి ప్రతిభను కనబర్చిన నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఎం. అప్పలనాయుడు,డి.ఐ. ఎం. సైదీశ్వర్,సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్,ఎస్.ఐ. పి. సాయికుమార్, నాంపల్లి పి.ఎస్. కానిస్టేబుల్స్ డి. శాంతికుమార్,పి. ప్రదీప్,నాగరాజు,సాగర్,రవి వర్మ,సెంట్రల్ జోన్ పి.సి. దీప్‌లను ఏ.సి.పి. సంజయ్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మగ శిశువు తల్లిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి, శిశువును క్షేమంగా తల్లికి అప్పగించడంతో, శిశువు తల్లి ప్రత్యేకంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సుల్తాన్ బజార్ పరిధిలో పట్టుబడ్డ హవాలా డబ్బు ...

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నల్లటి బ్యాగులో అనుమానాస్పదంగా తరలిస్తున్న రూ.6 లక్షల 69 వేల హవాలా డబ్బు , మూడు సెల్ఫోన్లను సుల్తాన్ బజార్ పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ శంకర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాసాచారీ లు ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.. సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయల్ ప్లాజా భవనానికి ఎదురుగా ఉన్న రోడ్డుపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా నల్లటి బ్యాగులో డబ్బును తరలిస్తున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. ఎస్సై నరేష్, కానిస్టేబుల్స్ నవీన్ రెడ్డి ,దీపక్ లతో కలిసి వారిని వెంబడించి పట్టుకున్నట్టు చెప్పారు. అనంతరం వారి బ్యాగును పరిశీలించగా అందులో రూ. 6,60,000 గుర్తించాలని అన్నారు. వాటి వివరాలను అడగగా సంబంధిత పత్రాలను చూపకపోవడంతో హవాలా డబ్బుగా గుర్తించినట్టు తెలిపారు. అనంతరం వారిని స్టేషన్కు తరలించి హవాలా డబ్బును, మూడు సెల్ ఫోన్ లను వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వ్యక్తుల పేర్లు సంజయ్ కుమార్ మహంకారి (43) బీమర్ బాయ్ దేవాజి బాయ్ రాజ్పుత్ (25) అర్జున్ భాయ్ చందాజీ రాజ్ పుత్ (34) లగా తెలిపారు. అనంతరం హావాలా డబ్బును అయాకార్ భవనంలోని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ కు తదుపరి పరిశోధన కొరకు అప్పగించినట్లు వారు తెలిపారు.

# 27న 'జనువాడ' 3 పుస్తకాల ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ఃతెలంగాణ కవుల సంఘం(సుతారం వెంకటనారాయణ) ,కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్(అనుము ప్రభాకరాచారి) ఆధ్వర్యంలో ప్రముఖ కవి ,ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన 3 పుస్తకాల ఆవిష్కరణ రవీంద్రభారతిలో ఈనెల 27 న సాయంత్రం 6గం.లకు నిర్వహించనున్నారు. 1.సుందరేశ్వర శతకం,(వెల్దండ సత్యనారాయణ కవి,ఆవిష్కర్త) 2.పద్యకవితా మురుమురాలు(ఆవిష్కర్త-పాశం యాదగిరిరావు సీనియర్ జర్నలిస్టు) 3.ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణ కవిత్వము(సిద్ధాంత గ్రంథం,ఆవిష్కర్త-సుధామ కవి). 4.జనువాడ ఫౌండేషన్ పోస్టర్..ఇలా 4 ఆవిష్కరణలు నిర్వహిస్తున్నారు. డా.మామిడి హరికృష్ణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్,నాళేశ్వరం శంకరం తెలంగాణ రచయితల సంఘం ,విహారి సాహితీవిమర్శకులు, సీఆర్ భగవంతరావు, పాలపర్తి సంధ్యారాణి-అతిథులుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సెయింట్ ఆన్స్ హైస్కూల్ 1999 బ్యాచ్ మాజీ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుక




హైదరాబాద్ మేజర్ న్యూస్ : సెయింట్ ఆన్స్ హైస్కూల్ 1999 బ్యాచ్‌కు చెందిన 100 మందికి పైగా మాజీ విద్యార్థులు తమ 25వ సిల్వర్ జూబ్లీ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుక వారి పాఠశాల దశలో ఏర్పడిన బంధాలను గుర్తుచేసే ఓ ప్రత్యేక సందర్భమైంది. స్నేహభావంతో, ఆత్మీయతతో నిండిన ఈ కార్యక్రమం, సెయింట్ ఆన్స్‌లో గడిచిన రోజులు వారి జీవితాల్లోని మరపురాని సంఘటనలుగా నిలిచాయనే దానికి నిదర్శనమైంది. ఈ పునఃసందడి (రీయూనియన్) సహవాసం కేవలం పాత జ్ఞాపకాలను పునరుద్ధరించే సంఘటన మాత్రమే కాదుబీ ఇది అందరి విజయాలు, సాధనలను సంబరంగా జరుపుకునే అరుదైన అవకాశం. భాగస్వాములు, ఇప్పుడు వివిధ రంగాల్లో ఘన విజయాలు సాధించిన వ్యక్తులు, తల్లిదండ్రులు, సమాజ సేవకులుగా ఉన్న వారు, వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ వేడుక సెయింట్ ఆన్స్ బోధన సిబ్బంది, సిస్టర్స్ అందించిన అమూల్యమైన మార్గదర్శకతకు కృతజ్ఞతా పూర్వక నివాళి. వారి అంకిత భావం, నిబద్ధత, విద్యార్థులకు అందించిన పోషణాత్మక, స్ఫూర్తిదాయక విద్యా పర్యావరణం అందరినీ ప్రేరేపించింది."ఇది ఒక జ్ఞాపకాల పునరుజ్జీవనం మాత్రమే కాకుండా, కలిసివున్న ప్రతి ఒక్కరి విజయాల సాక్ష్యంగా నిలిచిన వేడుక" అని పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# 7వ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ గెలుపొందిన ఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్'



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్పీకింగ్ టైగర్ బుక్స్ ప్రచురించిన ఉపమన్యు ఛటర్జీ రచించిన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' అనే పుస్తకం జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ 2024 విజేతగా ప్రకటించబడింది. రూ.25 లక్షల బహుమతిని పొందింది. జేసీబీ ఇండియా ప్రధాన కార్యాలయమైన బల్లబ్‌గఢ్‌లో ఈ కార్యక్ర మం జరిగింది. 'మిర్రర్ మెల్టింగ్' పేరుతో దిల్లీ కళాకారుల ద్వయం తుక్రాల్, టాగ్రా రూపొందించిన శిల్పంతో కూడిన ప్రఖ్యాత ట్రోఫీని ఉపమన్యు ఛటర్జీకి బహుకరించారు. జేసీబీ చైర్మన్ లార్డ్ బామ్‌ఫోర్డ్ తరపున జేసీబీ ఇండియా సీఈవో %డ% ఎండీ దీపక్ శెట్టి ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దీపక్ శెట్టి మాట్లాడుతూ, "భారతీయ సాహిత్యం యొక్క భారతీయత ను వేడుక చేసుకునేందుకు లార్డ్ బామ్‌ఫోర్డ్ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ ను రూపొందించారు. సంవత్సరా లుగా ఈ అవార్డు చాలా పరిశీలనాత్మకమైన రచనలకు ఇవ్వబడింది. ఈ సంవత్సరం కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదు. మొత్తం జేసీబీ కుటుంబం తరపున ఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' కు అభినందనలు" అని అన్నారు."ప్రాంతీయ భాషల్లోని సమకాలీన భారతీయ సాహిత్యం పాఠకులకు అందించాల్సినవి చాలా ఉన్నాయి. అధి క నాణ్యత అనువాదాలకు మద్దతు ఇవ్వడంలో, ప్రచారం చేయడంలో ప్రచురణకర్తలు కీలక పాత్ర పోషిస్తారు, తద్వారా ఈ రచనలు పాత, యువ పాఠకులకు వారి ప్రాధాన్యతలకు సరిపోయే వేదికల ద్వారా అందుబాటు లో ఉంటాయి. సాహిత్యం రాయడం, చదవడం రెండింటిలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న విధానం, ముందు ముందు మరెన్నో ఉత్తేజకరమైన పఠన అనుభవాలను వాగ్దానం చేస్తోంది" అని శెట్టి తెలిపారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల

## : మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

● డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి. ● సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి...సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం



నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ సి.పి.ఓ. బద్రీనాథ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సెలవుల్లో నడిపే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి




సిద్దిపేట:మేజర్ న్యూస్:ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ధోరణి నశించాలంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు సిద్దిపేట పట్టణ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు.విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తుందని ఆదివారంను సెలవు రోజుగా ప్రకటిస్తే ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులకు స్పెషల్ క్లాసుల పేరిట ర్యాంక్ ల పేరిట ఆదివారం కూడా పాఠశాలలను నడుపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం పాఠశాలను నిర్వహిస్తున్న కార్పొరేట్ పాఠశాలలోని తరగతులను బహిష్కరించారు సిద్దిపేట పట్టణ ఎస్ఎఫ్ఐ కమిటీ.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో అనేక ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఎలాంటి అనుమతులు లేకుండా యధావిధిగా స్కూల్ లను నడిపిస్తూ విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారని సిద్దిపేట పట్టణంలో ఆదివారం దాదాపు రెండు శ్రీ చైతన్య బ్రాంచ్ లు అలానే మెరీడియన్ స్కూల్ ని బాయ్ కట్ చేశామని తెలిపారు.ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు చదువు పేరుతో తీసుకొచ్చే ఈ ఒత్తిడి విద్యార్థులను ఎంతో మానసిక ఒత్తిడికి గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనేకమంది విద్యార్థులు ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు ఎక్కడుంటారో అని అడిగి తెలుసుకొని మరి స్వయంగా తమ దగ్గరకు వచ్చి ఆదివారం అని కూడా తేడా లేకుండా మాములు రోజులా పాఠశాల నడుపుతున్నారని ఒక్కరోజు కూడా సెలవు ఇయ్యకుండా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారని చెప్పారు.విధ్యార్థులు చెప్పిన వెంటనే సిద్ధిపేట పట్టణంలోని శ్రీ చైతన్య రెండు బ్రాంచ్ లతో పాటు మెరిడియన్ స్కూల్ కి కూడా వెళ్లి పాఠశాల విధులు బహిష్కరించామని తెలిపారు. స్థానిక ఎంఈఓ,డిఈఓలు ఏం చేస్తున్నారని నిలదీశారు ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు.మండల జిల్లా అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నట్టుగా అనుమానం వ్యక్తం చేశారు.లేకపోతే ఇన్ని అక్రమాలు జరుగుతున్నా విద్యార్థులపై ఇంత కఠినంగా వ్యవహరిస్తున్నా ఆయా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు.ఇది ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు అజయ్,ప్రవీణ్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి....భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగినదని అటువంటి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.టిజి ఓ నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ ల అధ్వర్యంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హజరై మాట్లాడుతూ కుల వివక్ష ,నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు. దేశానికి దక్షణ భారత దేశంలో రెండవ రాజధాని వుండాలని బా బా సా ెహ బ్ ముందు చూపుతో ్రప తి పా ద ్న బా బా సా ెహ బ్ ముందు చూపు కు నిదర్శనమన్నారు.




బోధించు,సమికరించు పొరాడి బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొందాలన్నారు.హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్, మాట్లాడుతు మను అధర్మ శాస్త్రం రాజ్యాంగం గా చెలమణి అయి బహుజనులను చదువుకు,ఉద్యోగాలకు,రాజకీయ అధికారం,సంపద లేకుండా చెసిందన్నారు.తొటి మనిషిని మనిషిగా చూడ నిరాకరించిందన్నారు.డాక్టర్ బి అర్ .అంబేద్క ర్ అందించి న భారత రాజ్యాంగం వల్ల విద్య,ఉద్యోగాలు ,సంపద లు వచ్చాయాన్నారు. టిఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్, మాట్లాడు తూ భారత నేటికి కుల,మత వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిద్రలో వున్న బిసిలు మెల్కొని రాజకీయ అధికారాన్ని సాధించుకొవాలన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం తర్వాత బిసి ల కుల గణన జరపలెదన్నారు. ప్రస్తుతం జరుపుతున్న కులగణన ద్వారా మనమెంత మందిమొ జనాభా లెక్కలు బయటకు వస్తాయన్నారు.బిసిలకు విద్య,ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్ లు అమలవుతున్నాయని చట్ట సభలలో రిజర్వేషన్ లు లేవన్నారు.ఇడబ్లు ఎస్ రిజర్వేషన్ పేరుతో అధిపత్య కులాలు ఎస్సీ ఎస్టీ,



బిసి ల ఉద్యోగాలను దొచుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు.భారత రాజ్యంగం వెలుగులో సమసమజా నిర్మాణానికి పునాదులు వెయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాట్లాడుతు స్వేచ్ఛ,సమానత్వం సొదరభావం ,సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయన్ని భారత రాజ్యంగం అందించిందన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల జివితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగుల నిర్వహించాలన్నారు.రాజ్యాంగ దినొత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.అర్.అంబెద్కర్ కాంస్య విగ్రహ కమిటి అధ్యక్షులు గంగాధర్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న,గౌడ సంఘం నాయకులు బాల్ రాజ్ గౌడ్,తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయయరాలు అర్చన కులకర్ణ,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,జిల్లా కార్యదర్శి దయా సాగర్,వివిధ సంఘాల నేతలు అహ్మద్,బ్యాగరి వేణు,గరుగుల శ్రీ నివాస్,న్యాయవాది సిద్దిరాములు విశ్రాంత ఉపాధ్యాయులు రాధకిషన్,మానయ్య,కుంట బాల్ రాజు,నాగరాజు,నాంపల్లి,బొట్టు నర్సింగ్ రావు,నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ బాబు,నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.అర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినిలు సానియా,శ్రీ లత లు రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చెయించారు.ఎస్సీ గురుకుల విద్యార్థిని బార్గవి వార్తలు చదివారు. రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాస ,క్విజ్ పొటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మెదక్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జెల్ల సుధాకర్, గంగన్న,నరేందర్,బొందుగుల నాగరాజు లు వినతి పత్రం సమర్పించారు. కళాకారుడు మధు అంబేద్కర్ ను స్మరిస్తూ పాటలు పాడారు.

# సెంట్రల్ జైలును జిల్లా న్యాయ సేవాధికార

## సంస్థ కార్యదర్శి సందర్శన



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి .బి.రమేష్ సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదు-పాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు.మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.